భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

11, అక్టోబర్ 2026, ఆదివారం

భారత్ సమాచార్

# ఆదివారం రాశి ఫలాలు.. ఎవరికీ అదృష్టం కలిసొస్తుందో ?




**భారత్ సమాచార్, డిజిటల్:**

### మేషం

మిత్రులతో కలిసి దైవదర్శనాలు చేసుకుంటారు. కొత్త కార్యక్రమాలు ప్రారంభించేందుకు ఉన్న అవరోధాలు తొలగిపోతాయి. ఉద్యోగులకు పదోన్నతులు లభించే అవకాశాలున్నాయి. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు ఫలించే సూచనలు కనిపిస్తున్నాయి. ఆప్తుల నుంచి అందే శుభవార్తలు ఉత్సాహాన్ని పెంచుతాయి. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థిక లాభాలు పొందుతారు.

### వృషభం

వృత్తి, వ్యాపారాలు సాధారణంగా సాగుతాయి. ఆర్థిక లావాదేవీలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో నిరాశ ఎదురవుతుంది. బంధువులతో ఏర్పడే వివాదాలు చికాకు కలిగిస్తాయి. కుటుంబంలో గందరగోళ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉంది. చేపట్టిన పనులను పూర్తి చేయడానికి ఎక్కువ శ్రమించాల్సి వస్తుంది. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తగా ఉండాలి.

### మిథునం

ఉద్యోగులకు జీతభత్యాలకు సంబంధించి శుభవార్తలు అందే అవకాశాలున్నాయి. అనుకున్న సమయానికి పనులను పూర్తి చేస్తారు. కొత్త వాహనం కొనుగోలు చేయాలనే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వ్యాపారాల్లో లాభాలు పెరిగే సూచనలు ఉన్నాయి. బంధుమిత్రులతో కలిసి ఇంట్లో ఉత్సాహంగా గడుపుతారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలపై ఆసక్తి పెరుగుతుంది.

### కర్కాటకం

కొత్త వాహనం కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఉద్యోగ, వ్యాపార రంగాలు సంతృప్తికరంగా సాగుతాయి. కొత్త వ్యక్తులతో ఏర్పడే పరిచయాలు భవిష్యత్తులో ప్రయోజనకరంగా మారతాయి. అప్పులిచ్చిన వారి ఒత్తిడి నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది. ఆకస్మిక ధనలాభ సూచనలు ఉన్నాయి. బంధువుల నుంచి విలువైన సమాచారం అందుతుంది.

### సింహం

కొన్ని విషయాల్లో సొంత నిర్ణయాలు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవచ్చు. కొత్తగా అప్పులు తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తారు. దైవ సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తారు. ఉద్యోగ, వ్యాపార వ్యవహారాలు కొంత అసౌకర్యానికి గురిచేస్తాయి. బంధువులతో మాటపట్టింపులు ఏర్పడే అవకాశం ఉంది. ఆకస్మిక ప్రయాణాలు చేయాల్సి రావచ్చు.

## కన్య

వ్యాపారాల్లో స్వల్ప లాభాలు పొందుతారు. అనుకోని ప్రయాణ సూచనలు ఉన్నాయి. ఇంట్లో శుభకార్యాలు నిర్వహించే అవకాశం ఉంది. ఆర్థిక పరిస్థితులు కొంత మెరుగుపడతాయి. అధికారులతో సఖ్యత పెరుగుతుంది. కుటుంబ పెద్దల నుంచి అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందుతుంది. చేపట్టిన పనుల్లో ఎదురయ్యే అవాంతరాలను అధిగమించి ముందుకు సాగుతారు.

## తుల

వ్యాపార విస్తరణకు అవసరమైన పెట్టుబడులు సమకూరుతాయి. ఉద్యోగాల్లో అదనపు పనిభారం నుంచి ఉపశమనం లభిస్తుంది. బంధువుల నుంచి శుభవార్తలు అందుతాయి. చేపట్టిన పనుల్లో విజయాన్ని సాధిస్తారు. జీవిత భాగస్వామితో కలిసి దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. పిల్లల విద్యకు సంబంధించిన విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

## వృశ్చికం

సహోద్యోగులతో ఉన్న విభేదాలు తొలగిపోయే అవకాశాలున్నాయి. ఇంటా బయట అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. కొత్త వ్యాపారాలను ప్రారంభించి లాభాలు పొందే సూచనలు ఉన్నాయి. నిరుద్యోగులు ఉద్యోగ ప్రయత్నాలను మరింత వేగవంతం చేస్తారు. ఇతరుల ద్వారా ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకుంటారు. వృత్తి, ఉద్యోగ రంగాల్లో మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

## ధనుస్సు

విందులు, వినోదాల కోసం ఖర్చులు పెరుగుతాయి. ఇంటా బయట అనవసర వివాదాలు ఎదురయ్యే అవకాశం ఉంది. వృత్తి, ఉద్యోగ వ్యవహారాలు నిరుత్సాహానికి గురిచేస్తాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొత్తగా అప్పులు తీసుకునే ప్రయత్నాలు చేస్తారు. ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిది. చేపట్టిన పనుల్లో శ్రమ ఎక్కువగా ఉన్నా ఆశించిన ఫలితాలు ఆలస్యమవుతాయి.

## మకరం

కొందరి ప్రవర్తన వల్ల కుటుంబంలో ఇబ్బందులు, మానసిక ఒత్తిడి ఎదురవుతాయి. చేపట్టిన పనులు నెమ్మదిగా సాగుతాయి. కొత్త అప్పులు చేయాల్సిన పరిస్థితులు రావచ్చు. వ్యాపార, ఉద్యోగ రంగాల్లో నిరాశ ఎదురయ్యే సూచనలు ఉన్నాయి. ముఖ్యమైన పనుల కోసం ఎంత శ్రమించినా వెంటనే ఫలితాలు కనిపించకపోవచ్చు. సోదరులతో ఉన్న స్థిరాస్తి వివాదాలు తొలగిపోయే అవకాశం ఉంది.

## కుంభం

వృత్తి, ఉద్యోగ రంగాల్లో మీ ప్రతిభ వెలుగులోకి వస్తుంది. పిల్లల విద్య, ఉద్యోగ ప్రయత్నాలు అనుకూల ఫలితాలను ఇచ్చే సూచనలు ఉన్నాయి. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. చేపట్టిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభవార్తలు అందుతాయి. కొత్త వాహనం కొనుగోలు చేసే అవకాశం ఉంది.

## మీనం

వృత్తి, వ్యాపారాల్లో పని ఒత్తిడి పెరుగుతుంది. చిన్ననాటి మిత్రులతో విభేదాలు ఏర్పడే సూచనలు ఉన్నాయి. చేపట్టిన పనులను వాయిదా వేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగంలో అధికారులతో వివాదాలు తలెత్తకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి. దూర ప్రయాణాలను వాయిదా వేయడం మంచిది. ఆర్థిక విషయాల్లో ఒడిదుడుకులు ఎదురయ్యే అవకాశం ఉంది.

గమనిక: ఇవి సంప్రదాయ జ్యోతిష్య అంచనాల ఆధారంగా ఇచ్చిన రాశి ఫలాలు మాత్రమే. వీటిని ఖచ్చితమైన భవిష్యవాణిగా భావించకండి.

© 2026 Bharath Samachar